## మహానందిస్వరుడికి కాణిపాకం పట్టు వస్త్రాలు



2లో..


# హంస వాయిస్

మా అక్షరం... సామాన్యుడి గళం

కర్నూలు | నంద్యాల

సోమవారం | 24 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు





## ఏపిపిఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

కర్నూలు, ఫిబ్రవరి 23 (హంస వాయిస్):
జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్ష నిర్వహించే పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదివారం సందర్శించి, పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి , పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ కర్నూలు పట్టణంలోని కర్నూలు సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ కళాశాలను పరిశీలించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో

2లో..

## ప్రశాంతంగా 30 కేంద్రాలలో

# ఏపీపీఎస్సీ గ్రూప్ పరీక్షలు

- పేపర్ -1 పరీక్షకు 86.99 శాతం మంది అభ్యర్థులు హాజరు.
- పేపర్-2 పరీక్షలకు 86.84.శాతం మంది అభ్యర్థులు హాజరు.
- జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.
- సంతృప్తికరంగా ఉందని వెల్లడి



కర్నూలు ఫిబ్రవరి 23 (హంస వాయిస్):
జిల్లాలోని 30 కేంద్రాలలో ఏపీపీఎస్సీ గ్రూప్- II పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డు సెయింట్ జోసెఫ్ కాలేజీ లో నిర్వహిస్తున్న ఏపీపిఎస్సి గ్రూప్- II పరీక్షల తీరును జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పరిశీలించారు,స్థానిక ఏ క్యాంప్ మాంటే సోరి స్కూల్ మరియు ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల లలో నిర్వహిస్తున్న ఏపీపిఎస్సి గ్రూప్- II పరీక్షల తీరును జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10.00 గంటల నుంచి 12:30 గంటల వరకు,

2లో..

## జాతీయ అవార్డును అందుకున్న ఏపీ మోడల్ స్కూల్

- వరుస విజయాలతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శ పాఠశాల

మహానంది, ఫిబ్రవరి 23 (హంస వాయిస్):
మహానంది మండల కేంద్రం యం.తిమ్మాపురంలోని ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాల నుండి జాతీయస్థాయిలో ఎంపికైన ప్రాజెక్టుకు గాను విప్రో ఎర్థియన్ అవార్డ్ ను అంతర్జాతీయ కార్పొరేట్ దిగ్గజ సంస్థ అయిన విప్రో లిమిటెడ్ సీఈఒ అనురాగ్ బెహర్ చేతుల మీదుగ అందుకోవడం ఆనందదాయకమని ప్రిన్సిపాల్ కె. లక్ష్మణరావు తెలిపారు. వేల సంఖ్యలో ప్రవేటు విద్య సంస్థలను సైతం వెనక్కు నెట్టి అగ్ర స్థానం లో నిలిచిన తమ పాఠశాల ప్రాజెక్టు ఈ అవార్డు అందుకోవడం తమ పాఠశాలకే కాకుండా అందరికీ గర్వ కారణమన్నారు.

8లో..

## రాష్ట్ర గవర్నర్ శ్రీశైల పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం చేయండి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

2లో..



## భక్తుల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



శ్రీశైలం/నంద్యాల 23 ( హంస వాయిస్ )
సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పరిశీలించారు. ఆదివారం శ్రీశైలంలోని హఠకేశ్వరం, కైలాస ద్వారం, కమాండ్ కంట్రోల్ రూమ్, పారిశుద్ధ్యం, 30 పడకల ఆసుపత్రి, మెడికల్ వైద్య శిబిరాలు, తదితర ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి పరిశీలించారు.

2లో..



## రాష్ట్ర గవర్నర్ శ్రీశైల పర్యటనకు

# ఏర్పాట్లు సిద్ధం చేయండి

**శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 23 (హంస వాయిస్)**

: *ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ నెల 24, 25 వ తేదీలలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలం విచ్చేస్తున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం సున్నిపెంట హెలిపాడ్ మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

*ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ నెల 24, 25 వ తేదీలలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలం విచ్చేస్తున్న సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిద్ధం చేసిన సున్నిపెంట హెలిప్యాడ్ మైదానాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ చుట్టూ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ స్ప్రింక్లింగ్ చేయాలని ఆర్ అండ్ బి, అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. కాన్వాయ్ వెంట మంచి కండిషన్ గల వాహనాలను ఏర్పాటు చేయాలని జిల్లా రవాణా అధికారులను ఆదేశించారు. భ్రమరాంబా అతిథిగృహంలో ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర గవర్నరుకు వసతి, అల్పాహారం, తేనీరు, భోజనం తదితర ఏర్పాట్లను చేయాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారికి సూచించారు. కాన్వాయ్ వెంట, దేవస్థాన పరిధిలో అగ్నిమాపక వాహనాలు, సిబ్బందితో సహ సిద్ధంగా ఉంచుకోవాలని అగ్నిమాపక సిబ్బందిని ఆదేశించారు. హెలిప్యాడ్ సమీపంలో మెడికల్ క్యాంప్, అంబులెన్స్, కార్డియాలజిస్ట్ తో పాటు నైపుణ్యం గల డాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలని డిఎం అండ్ హెచ్.ఓ, డిసిహెచ్ ఎస్, నంద్యాల సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర గవర్నరు పర్యటించే ప్రదేశాలలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని డిపిఓను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపిఎస్పిడిసిఎల్ వారిని కలెక్టర్ ఆదేశించారు. ఆహారపదార్థాలలో కలుషితం లేకుండా పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దేవస్థానములో సంప్రదాయాను అనుసరించి రాష్ట్ర గవర్నరకు శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామి వార్ల దర్శనాలను శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారివారిని కలెక్టర్ ఆదేశించారు.





# మహానందిస్వరుడికి కాణిపాకం పట్టు వస్త్రాలు

**మహానంది, ఫిబ్రవరి 23 (హంస వాయిస్):**

మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగే కల్యాణానికి కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలను ఆలయ ఈవో పెంచల కిషోర్ దంపతులతోపాటు వేద పండితులు, స్థానాచార్యులు, అర్చకులు ఆలయ సిబ్బందితో తీసుకొచ్చారు. ఆదివారం ఉదయం మహానంది చేరుకొన్న వీరికి ఆలయ ముఖ మంటపం వద్ద ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, ఆధ్వర్యంలో వేదపండితులు, స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్ల ఆలయాల్లో అర్చకులకు పట్టు వస్త్రాలను ఈవో దంపతులు అందజేశారు. అనంతరం ప్రధాన ఆలయాల్లో మహానందీశ్వరునికి, కామేశ్వరీ దేవికి అభిషేకార్చన పూజలను నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలోని కల్యాణ మంటపంలో వీరిని వేదపండితులు శాలువాతో సన్మానించగా ఈవో, స్వామివారి మెమెంటో, ప్రసాదాలు అందజేశారు. ప్రతి ఏడాది మహానంది బ్రహ్మోత్సవాలకు కాణిపాకం ఆలయం నుంచి పట్టు వస్త్రాలను తీసుకొని రావడం ఆనవాయితీ అని ఇందులో భాగంగానే
ఈ ఏడాది తీసుకొచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 30 కేంద్రాలలో

# ఏపీపీఎస్సీ గ్రూప్ పరీక్షలు




**గ్రూప్- II పరీక్షలు, పేపర్ -2 మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5 .30 గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 30 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-II పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఉదయం జరిగిన గ్రూప్- II పరీక్షలు పేపర్ -1 పరీక్షకు 9993 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 8693 మంది అభ్యర్థులు హాజరైనారు అని అన్నారు. మధ్యాహ్నం 3.00 నుండి 5 .30 వరకు పేపర్-2 పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేపర్ -2 పరీక్షలకు 9993 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా**
**8678 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు అని అన్నారు.పేపర్ -1 పరీక్షకు**
**86.99 శాతం అభ్యర్థులు, పేపర్-2 పరీక్షలకు 86.84.శాతం అభ్యర్థులు హాజరైనారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయని కలెక్టర్ తెలిపారు.**

## ఏపిపిఎస్సీ గ్రూప్2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలలో భద్రతా

# ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**(మొదటిపేజీ తరువాయి)**

**క్లస్టర్ల వారీగా పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మాల్ ప్రాక్టీస్ వంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు చేపట్టామన్నారు. అభ్యర్థులు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా తనిఖీలు చేపట్టామన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు**



**మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్ష పూర్తయ్యేవరకూ అందరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించామన్నారు. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు గ్రూప్ 2 పరీక్షలు ఉన్నాయన్నారు. జిల్లా ఎస్పీ వెంట కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , సిఐలు తేజమూర్తి, కేశవ రెడ్డి, నాగరాజారావు, పవన్ కుమార్ ఉన్నారు.**

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిన బంకు

**హోళగుంద, ఫిబ్రవరి 23, (హంస వాయిస్ ): హోళగుంద మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో బోయ మల్లయ్య నిర్వహిస్తున్న బీడీ బంకు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది.దీంతో బంకులో ఉన్న దాదాపు రూ.50/-వేల సామాగ్రిలు కాలిపోయినట్టు బాధితుడు తెలిపారు.బంకు కాలిపోవడంతో బాధితుడు కన్నీటిపర్యంతమయ్యాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.**





# మానవత సేవలు అమూల్యం..

## మానవత సేవలు అభినందనీయము

**కర్నూలు, ఫిబ్రవరి 23 (హంస వాయిస్):**

మానవత నెలవారీ సమావేశం మానవత కార్యాలయం వెంకటరమణ కాలనీ నందు ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమానికి సభధ్యకులు గా మానవత ప్రోగ్రామ్ కమిటీ చెర్మన్ గోనూరు యుగంధర్ శెట్టి కార్యక్రమాన్ని నిర్యహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి షఫీద్దీన్ , మరియు కర్నూలు ఏపస్పి బేటాలియం డీస్పీ మహబూబ్ బాష మాట్లాడుతూ, మానవత చేస్తున్న సేవలు అభినందనీయం ముఖ్యంగా ఫీజర్ బాక్స్లు, శాంతి రథము లు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పెంపకము, రక్తదాన శిబిరాలు, 'ఐ' డొనేషన్ సేకరించుట ఎంతో అభినందించదగ్గ విషయం. ఇవన్నీ కూడా నేటి సమాజానికి ఎంతో అవసరమైనది ఇటువంటివి ఉచితంగా సమకూరుస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కర్నూలు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మానవత కర్నూలు జిల్లా కన్వీనర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపు ని మాంటేశ్వరి స్కూల్ ఏ క్యాంపు ఆవరణంలో విశ్వ భారతి హాస్పిటల్ వారి సౌజన్యంతో మార్చి 2 న ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు అదేవిధంగా మార్చి 6వ తేదీ కలెక్టరేట్ ఆవరణంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలను ని మానవతా మహిళా విభాగం వారు ఏర్పాటు చేశారని అదేవిధంగా మార్చి 7న సునయన ఆడిటోరియం కలెక్టరేట్ నందు మహిళా దినోత్సవ సందర్భంగా మానవతా మహిళా విభాగం వారు ఆటల పోటీల్లో గెలిచిన వారికి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు అని ఆయన తెలియజేశారు. మానవత యూనిట్ డైమండ్ కమిటీ చైర్మన్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు తో పాటు మరెన్నో వైద్య పరీక్షలు దాదాపు 1000/ రూపాయలు నుండి 1500/ రూపాయలు ఖర్చయ్యే వైద్య పరీక్షల్ని విశ్వభారతి హాస్పిటల్ వారు అందిస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు, ఆత్మీయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాల్ని విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంతోమందికి ఈ సేవ అందించాలని ఆయన అన్నారు. మానవత కోశాధికారి రమణ, జమ , ఖర్చులను వివరించడం జరిగినది, కార్యక్రమంలో శాంతి ర్యాలీల కమిటీ చైర్మన్ డాక్టర్.ఎం శివారెడ్డి, కమిటీ చైర్మన్ మెంబర్షిప్ కమిటీ చైర్మన్ శేషయ్య, ఉపాధ్యక్షులు తిరుపతి సాయి, మాజీ మానవత అధ్యక్షులు శశిధర్ ,ప్రధాన కార్యదర్శి నాదెండ్ల కిషన్, రమణ, రత్నాకర్ రెడ్డి , సురేష్ , మీనాక్షి రెడ్డి, సఖ్యత,,మాధవ రెడ్డి , చంద్రారెడ్డి, శరభ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 23 ( హంస వాయిస్ ):**




నిరుద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా రంగప్ప జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ లు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రూప్ 2 అభ్యర్థులు రోస్టర్ విధానంలో తప్పులను సరిచేసిన తర్వాత పరీక్షలు నిర్వహించాలని మొదటినుంచి పోరాటం చేస్తూ వస్తున్న గత మూడు రోజుల నుండి తీవ్రమైన ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలను నీరు గార్చడానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా కృషిచేసి చివరి వరకు మాయమాటలు చెప్పి నమ్మించి నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేశారని అన్నారు. టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను నట్టేట ముంచుతుందని నిరుద్యోగుల పైన ఖాకీ పెత్తనం చేయడానికి ప్రయత్నం చేయడం దురదృష్టకరమని వారు అన్నారు. ఈరోజు పరీక్ష అయిపోయిన సరే ఈ కూటమి ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారు హెచ్చరించారు. గ్రూప్ 2 అభ్యర్థులు రోస్టర్ పాయింట్ సరిచేయాలని తీవ్రమైన ఆందోళనలు చేసిన చివరి నిమిషం వరకు వారిని మభ్యపెట్టి ఎట్టకెళ్ళకి మోసం చేశారని అన్నారు. అలాగే మెగా డీఎస్సీ విడుదల చేస్తామని మొదటి సంతకం పెట్టి ఎనిమిది నెలలైనా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా మోసం చేశారు అని తెలిపారు. కానిస్టేబుల్ అభ్యర్థులకు కోర్టు కేసు పేరుతో కాలయాపన చేసి ఫిజికల్ ఈవెంట్స్ లో కూడా చాలా తప్పుడు తడకలుగా చేసి అభ్యర్థులు కోర్టుల చుట్టూ తిరిగేలాగా ప్రభుత్వ వైఖరి ఉందని తెలిపారు. కావున అడుగడుగునా నిరుద్యోగులకు ఇచ్చిన మాటను తప్పడం మాయ మాటలు చెప్పి మోసం చేయడం తప్ప ప్రభుత్వం న్యాయంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. ఉక్కు పాదంతో నిరుద్యోగులను అణచివేసి పరీక్ష నిర్వహించడం సరైంది కాదని అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు అందరూ శాసనమండలి ఎన్నికలు జరుగుతున్న గుంటూరు కృష్ణ పశ్చిమగోదావరి తూర్పుగోదావరి జిల్లాలకు వెళ్లి తెలుగుదేశం బిజెపి జన సేన కూటమి అభ్యర్థులను ఓడించి నిరంతరం మన నిరుద్యోగుల పక్షాన శాసనమండలిలోనూ మనం చేసే ధర్నాలలోనూ ప్రత్యక్షంగా పాల్గొంటున్న ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ శాసనమండలి సభ్యులైన కేఎస్ లక్ష్మణరావు, డివి రాఘవులు నీ భారీ మెజార్టీతో గెలిపించి ఈ మాయ మాటలు చెప్పే ప్రభుత్వానీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# కాటికాపరుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించండి


**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 23, (హంస వాయిస్ :**



స్మశానంలో గుంతలు తీసి పూడ్చే కాల్చే కాటికాపరుల సమస్యలను అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం ద్వారా నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించే విధంగా కృషి చేయాలని ఎస్ జి కే ఎస్ రాష్ట్ర నాయకులు యండి ఆనందబాబు కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరిని కోరారు. ఆదివారం కర్నూల్ మండలం పసుపల గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే స్వగృహంలో స్మశానంలో గుంతలుతీసి పూడ్చే, కాల్చే కాటికాపరుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎండి ఆనంద్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ జి కృష్ణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు చిన్న నాగశేషులు, వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కళ్యాణ్ తో కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరిని కలిసి వినతి పత్రం ఇవ్వడంతో పాటు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా స్మశానంలో వృత్తి నిర్వహిస్తున్న గుంతలు తీసి పూడ్చే వాళ్లను కాల్చే వాళ్లను వృత్తిదారులుగా గుర్తించకపోగా ఇప్పటికీ ప్రభుత్వం దృష్టిలో అది ఒక వృత్తిగా కూడా లేదన్నారు. దళితుల సామాజిక వృత్తిగా ఉన్న ఈ సమస్యపై అసెంబ్లీలో చర్చించి, వెంటనే వృత్తి గుర్తింపు కార్డులను మంజూరు చేయడంతో పాటు 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలన్నారు. కరోనా కంటే భయంకరమైన వ్యాధులు ప్రబలే చాలీచాలని స్మశానాల్లో, స్థలాలు లేక పాతినచోటే తిరిగి పాతే సందర్భంగా సరిగా పుర్రె కుల్లకముందే చేతులతో ముట్టి బయటేసి తిరిగి పూడ్చాల్సిన పరిస్థితి ఉంటోందన్నారు. అయినా ఎలాంటి బతుకు భద్రత లేదని తెలియజేశారు, ఆరోగ్య బీమా ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించడంతోపాటు, ఆక్రమణకు గురవుతున్న స్మశానాలను రక్షించాలని, జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి గ్రామంలో రెండు ఎకరాల స్మశాన స్థలాన్ని కేటాయించి, కాంపౌండ్ వాల్ నిర్మించి, దారిని ఏర్పాటు చేసి, స్మశానంలో బోరు, షెడ్డును నిర్మించాలన్నారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో, 75 సంవత్సరాలుగా రాజ్యాంగం అమలవుతున్నా, నేటికి ఎలాంటి హక్కులకు నోచుకోని వాళ్ళు గానే స్మశానంలో గుంతలు తీసి పూడ్చే కాల్చే కాటికాపరులు ఉన్నారన్నారు అని తెలిపారు. ఇప్పటికైనా ప్రధాన సామాజిక రుగ్మతగా ఉన్న ఈ సమస్యపై అసెంబ్లీ లో చర్చించి పరిష్కారానికి మార్గం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఫిబ్రవరి 28న కాటికాపరుల జిల్లా సదస్సును కర్నూలు లో నిర్వహిస్తున్నామని సదస్సుకు హాజరుకావాలని ఎమ్మెల్యే ను ఆహ్వానించారు.

# పుట్టాలమ్మకు పూజలు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 23 (హంస వాయిస్) :** * అల్లగడ్డ మండలంలోని ఆర్ కృష్ణాపురం సమీపంలో వెలిసిన పుట్టలమ్మ క్షేత్రంలో ఆదివారము భక్తుల సందడి నెలకొంది వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కానుకలు సమర్పించుకున్నారు భక్తులకు ఆలయ ఈవో సాయి జయ చంద్రారెడ్డి అన్నదానం చేశారు



# విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 23 (హంస వాయిస్):**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో వచ్చే నెల మూడో తేదీ నుంచి జరిగే బ్రహ్మోత్సవాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆళ్లగడ్డ

విద్యుత్ ఏ డి ఈ రవికాంత్ చౌదరి ఆదివారం తెలిపారు ఈ మేరకు ఆయన ఎక్కువ అహోబిలంలో విద్యుత్ సిబ్బందితో 14 అదనపు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా భక్తులకు ఇబ్బంది కలవకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు

# పూట్టాలమ్మకు పూజలు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 23 (హంస వాయిస్)**

: * అల్లగడ్డ మండలంలోని ఆర్ కృష్ణాపురం సమీపంలో వెలిసిన పుట్టలమ్మ క్షేత్రంలో ఆదివారము భక్తుల సందడి నెలకొంది వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కానుకలు సమర్పించుకున్నారు భక్తులకు ఆలయ ఈవో సాయి జయ చంద్రారెడ్డి అన్నదానం చేశారు

# మంచి ప్రవర్తనతో మెలగాలి



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 23 (హంస వాయిస్):**

పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లుగా నమోదైన వారు మంచి ప్రవర్తనతో మెలగాలని రూరల్ ఎస్సై హరిప్రసాద్ సూచించారు ఆదివారము పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా మంచి ప్రవర్తనతో మెలగాలని ఇందుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# ఉచిత మంచినీటి కేంద్రం ప్రారంభం

**మహానంది, ఫిబ్రవరి 23(హంస వాయిస్):**

మహానంది మండలం గాజులపల్లి గ్రామ సమీపంలోని అంకిరెడ్డి చెరువు వద్ద నూతనంగా నిర్మించిన శుద్ధ జల కేంద్రాన్ని బనగానపల్లె మాజీ సర్పంచ్ రాజారెడ్డి ప్రారంభించారు. ఆదివారం గ్రామస్తులు బొజ్జయ్య, రామకృష్ణ, నరసింహ, మాబువలి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ..వారి తల్లిదండ్రులు బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా,తన సొంత రూ.28 లక్షల నిధులతో ఉచితంగా, శుద్ధ జల కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నంద్యాల ప్రకాశం జిల్లాలకు ప్రయాణం సాగించే ప్రయాణికులతో పాటు, స్థానికులకు ఉచితంగా సురక్షిత మంచినీటి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అడవి ప్రాంతంలో వెళ్లే ప్రయాణికులకు దప్పిక తీరేందుకు, ఈ నీటిని అందించేందుకు ఈ ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.











## ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,

# ఉద్యోగ భద్రత కల్పించాలి

- **ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.**
- **ఏఐటీయూసీ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఎస్. మునెప్ప డిమాండ్.**
- **ఆశ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

దేవనకొండ:, ఫిబ్రవరి 23 (హంస వాయిస్) : ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. మునెప్ప, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.రమీజాబి, జిల్లా నాయకులు ఎమ్. నరసరావు లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆదివారం దేవనకొండ నందు ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆశా యూనియన్ జిల్లా నాయకురాలు డి. రాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఆశా వర్కర్స్ ను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలన్నారు. అంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలు ఆశా వర్కర్లకు కల్పించాలన్నారు. 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు.సాధారణ సెలవులు,వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశాలకు రికార్డులు, నాణ్యమైన యూనిఫామ్ సరఫరా చేయాలన్నారు. గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. డిఎం అండ్ హెచ్ఓ సంతకంతో కూడిన గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. యాప్ లలో సమాచారాన్ని అప్లోడ్ చేయడానికి కనీసం 5జి ఫోన్లు ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి పని భారం తగ్గించాలన్నారు. ఏ.ఎన్.ఎం,జి.ఎన్.ఎమ్ పూర్తిచేసిన ఆశా కార్యకర్తలకు ఉద్యోగ సర్వీసును అప్రెంటిస్ గా పరిగణించి ఏఎన్ఎం గా పదోన్నతి కల్పించాలన్నారు. రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, నెలకు పెన్షన్ 10 వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఆశా కార్యకర్త డ్యూటీలో మరణిస్తే ఎక్స్గ్రేషియా 5 లక్షలు చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, మరణించిన ఆశాల దహన సంస్కారాలు ఖర్చులకు గాను 20 వేలు ఇవ్వాలన్నారు. ఆశాలకు ప్రమాద బీమా 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ ఉచితంగా ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న లెప్రసీ, టీబి, కరోనా అలవెన్స్ బకాయిలు ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయించరాదని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలపై రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఆశ యూనియన్ నాయకులు తులసమ్మ, రాధిక,రాధ, నాగవేణి,అరుణ, సువర్ణ, నాగలక్ష్మి, హైమావతి, సుజాత, కృష్ణవేణి, విజయలక్ష్మి, రాజమ్మ, కాంతమ్మ, జైనబీ, లక్ష్మీ ప్రసన్న, అనసూయ, సరోజ, అరుణ, జ్యోతి,మీనా, వరలక్ష్మీ,రామక్క,శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**అనంతరం ఆశ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నూతన జిల్లా కమిటీ ఎన్నిక.**

డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఎం.నరసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి.రాధ,ప్రధాన కార్యదర్శిగా డి. రమీజాబి, సహాయ కార్యదర్శులుగా రాధిక, దీనమ్మ, అధ్యక్షులుగా డి. దస్తగిరమ్మ,ఎమ్. తులసమ్మ, చాంద్ బి కోశాధికారిగా ఎం. నాగలక్ష్మి లతోపాటు 28 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మునియప్ప తెలిపారు.

# కష్టపడి పని చేసే వారిని పార్టీ గుర్తిస్తుంది

## వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి



**కర్నూలు, ఫిబ్రవరి 23 (హంస వాయిస్):**

**వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ని మరియు ఉమ్మడి కర్నూల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మాజీ అధ్యక్షురాలు ఎస్వీ విజయ మనోహరి ని వారి స్వగృహమునందు ఇటీవల కర్నూలు నగర వైఎస్ఆర్సిపి పార్టీ సోషల్ మీడియా విభాగ అధ్యక్షులుగా నియమించబడ్డ జి అశోక కుమార్ ఎస్ వి స్వగృహం నందు ఎస్ వి దంపతుల ను ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఎస్ వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజా కంటక నిర్ణయాలు తీసుకుని ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నదిని భవిష్యత్తు వైఎస్ఆర్సిపి పార్టీ దేనిని, కార్యకర్తలు ఎవరు నిరుత్సాహపడకుండా ప్రజా సమస్యలను గుర్తించుకుని వాటి పరిష్కారం కొరకు అధికారులను కలవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి వారికి అండగా నిలవాలని కోరారు కార్యకర్తలకు తాను అండగా ఉంటాను అని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త ను తాను గుర్తుంచుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్వీ యూత్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు**

# నేడే కామ్రేడ్ కే రాజగోపాల్ సంస్మరణ సభ: సిపిఎం

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 23 ( హంస వాయిస్ ):**

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ కార్పొరేటర్ కామ్రేడ్ కే రాజగోపాల్ సంస్మరణసభ ను నేడు అనగా సోమ వారం, హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్ నందు నిర్వహిస్తున్నామని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి, ఎం రాజశేఖర్ ,నగర కార్యదర్శి వర్గ సభ్యులు,ఎస్ ఎం డి షరీఫ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం, సిఐటియు ,ప్రజాతంత్ర ఉద్యమాలలో రాటు తేలిన నాయకుడని ,అనునిత్యం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ,కార్మిక, కర్షక హక్కుల కోసం నిరంతరం కృషి చేశారని ,చివరి శ్వాస వరకు ఆయన కమ్యూనిస్టు ఉద్యమాన్ని అంటు పెట్టు కొని ఉన్నాడని అటువంటి మహా నాయకుడు ఇటీవల కాలంలో మరణించారని, ఆయనను స్మరిస్తూ, నేడు సోమవారం సిపిఎం పార్టీ నాయకత్వంలో సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని, వారు తెలియజేశారు .ఈ సంస్మరణ సభకి సిపిఎం పార్టీ నాయకులు ,ప్రజాసంఘాల నాయకులు ,పేపర్ మిల్ కార్మిక సోదరులు, అలాగే సి ఐ టి యు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, సభ్యులు హాజరు కావాలని, మరిముఖ్యంగా రాజగోపాల్ అభిమానులు ,పార్టీ సానుభూతిపరులు ,హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

# శివ స్వాములకు మజ్జిగ పంపిణీ




**కర్నూలు ఫిబ్రవరి 23 ( హంస వాయిస్ ):**

**కర్నూలు నగరంలోని మహమ్మదీయ వర్క్ కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ ఆధ్వర్యంలో శివ స్వాములకు, భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. నగర శివారులోని పుల్లయ్య కాలేజీ వద్ద శిబిరం ఏర్పాటు చేసుకొని శ్రీశైలం వెళ్లే భక్తులకు, శివ స్వాములకు ఉచితంగా మజ్జిగను అందజేశారు. రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ నాయకత్వంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరికీ సేవ చేయాలన్నదే తమ ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు మన్సూర్ అలీ ఖాన్, తెలుగు యువత కర్నూలు జిల్లా అధ్యక్షుడు అబ్బాస్, మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ అధ్యక్షులు ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి రబ్బాని, సభ్యులు మహబూబ్, రమీజ్ బాషా, మునాఫ్, తదితరులు పాల్గొన్నారు,**



# జీవో విడుదల చేసే వరకు పోరాటం చేయాలి

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 23, (హంస వాయిస్ ):**




సివిల్ సప్లై హమాలీ లకు కొత్త కూలీ రేట్ల జీవో విడుదల చేసే వరకు పోరాటం చేయాలని అబ్దుల్ దేశయ్ అన్నారు. ఆదివారం మూడవ రోజు కర్నూల్ నగరం లోని ఏ క్యాంపు దగ్గర ఉండే సివిల్ సప్లై ఎమ్మెల్యేస్ పాయింటు దగ్గర బజారి అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా సివిల్ సప్లై ఓల్డ్ సిటీ సిఐటి నగర అధ్యక్షులు డి అబ్దుల్ దేశాయ్ హాజరై మాట్లాడారు. ఆర్ కృష్ణ రాష్ట్ర అధ్యక్షులు సివిల్ సప్లై హమాలి యూనియన్ ధర్నా హమాలీల కూలిరేట్లకు సంబంధించిన పెంచిన కొత్త కూలిరేట్లకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని ఏపీ సివిల్ సప్లై హమాలి యూనియన్ సివిల్ సప్లై అధ్యక్షుడు ఆర్ కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూల్ లోని సివిల్ సప్లై హమాలీ యూనియన్ కర్నూల్ ఎం ఎల్ ఎస్ పాయింట్ కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సివిల్ సప్లై హమాలీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కృష్ణ, సిఐటియు ఓల్డ్ సిటీ నగర అధ్యక్షులు డి అబ్దుల్ దేశాయ్ పాల్గొని మాట్లాడారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతుందన్నారు. ఇటీవల కాలంలో పెంచినటువంటి కూలి రేట్లు రూ 25 నుండి 28 సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. బోనస్ స్వీట్స్ కుట్టుకూలీ తో పాటు పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. హమాలీల సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బజారి కర్నూల్ ఎం ఎల్ ఎస్ పాయింట్ యూనియన్ సెక్రటరీ సోలమన్ రాజు,శివ, వినయ్,ప్రకాష్,రమేష్,శ్రీను, ఎం రాజు, వెంకటేష్ బాలరాజు మహేంద్ర డి సూరి మద్దిలేటి సుధాకర్ బి దేవరాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# అస్పృశ్యతకు వ్యతిరేకం సత్ గాడ్గే బాబా

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 23 ( హంస వాయిస్ ):**




ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం కర్నూల్ నగర కమిటీ ఆధ్వర్యంలో సబ్ గాడ్గే బాబు 146వ జయంతి పురస్కరించుకొని ఆదివారం సంఘం జిల్లా కార్యాలయం వీరనారి ఐలమ్మ ఆఫీసులో సి న్యూ సిటీ కార్యదర్శి సి శేషాద్రి అధ్యక్షతన జరిగింది. ముందుగా గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సి గురుశేఖర్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని షేంగావ్ అనే చిన్న పల్లెటూరులో కులవృత్తి చేసుకొని జీవించే రజక కుటుంబంలో 1876 ఫిబ్రవరి 23న జన్మించిన దేబుజి ఝింగ్రాజీ జనోర్కర్ కాల గమనంలో గాడ్గే బాబా అయ్యారు అని అన్నారు. ఈయన బాల్యం పేదలకు కష్టాలతో మొదలైంది లౌకిక బంధాలను వదిలి సన్యాసిగా మారాక బిచ్చమెత్తితే కుప్పలు తిప్పలుగా వచ్చిన డబ్బులు ఒక పైసా కూడా తనకోసం గాడ్గే బాబా ఖర్చు పెట్టుకో లేదు అని తెలిపారు. చివరివరకు పూరిపాక లోనే జీవించారు, చిరిగిన బట్టలు ధరించారని అన్నారు.1956 డిసెంబర్ 20న మరణించే వరకు అసాధారణమైన బాబాగా అనితర సాధ్యమైన జీవనం గడిపారని తెలిపారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు. బాబాలను దేవా దూతలుగా చూసే మనువాదులకు భారతదేశంలో నచ్చని ఒకే ఒక బాబా గాడ్గే బాబా వినడానికి ఆశ్చర్యంగా ఉన్న ఇది నిజం మనిషిని మనిషిగా గౌరవించని మనుధర్మం శాస్త్రాన్ని అడ్డం పెట్టుకొని శూద్రులకు అతి సూద్రులకు విద్యను దూరం చేసే స్వర్గ నరకాలు పాప పుణ్యాలు పునర్జన్మలు కర్మ సిద్ధాంతాలు ఆచార సంప్రదాయాలు కులము కట్టుబాట్ల పేరుతో ప్రజల బానిస భావజాలాన్ని పెంపొందించి ప్రజల బానిస భావజాలాన్ని శ్రమను దోచుకునే బతుకే మనువాదులు కర్మభూమిలో కులం మతం ఎప్పటికీ ఉండాలని కోరుకునే సనాతన వాదులు సంఘ సంస్కర్తగా గాడ్గే బాబా సామాజిక సేవని ఏనాడు మనసారా అంగీకరించలేదు అన్నారు. మార్గం మార్గదర్శకమైన గాడ్గే బాబా జీవితాన్ని దేశానికి చెప్పేందుకు ప్రయత్నం చేయలేదు అన్నారు. ఓల్డ్ సిటీ కార్యదర్శి సి హేచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ మూఢనమ్మకాలకు జంతు బలులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసిన వారు చదువు మాత్రమే మనుషుల్లో పేదరికం అసమానతల్ని రూపుమాపే మార్గమని నమ్మారు ఊరు ఊరు తిరిగి బిచ్చమెత్తి సేకరించిన డబ్బుతో ఆ సృష్టిలు శూద్రులు మహిళల కోసం 141 పాఠశాలలు కట్టి అక్షర జ్యోతులు వెలిగించారు పేదలకు అన్న సత్రాలు హాస్పిటల్స్ పశువులకు గోరక్షత కేంద్రాలు నిర్మించిన గాడ్గేబాబా పట్ల మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞత ప్రేమ ఉన్నాయి, బాబా నిర్మించిన పాఠశాలలో కులమతాలకు అతీతంగా ఇప్పటికీ అందరికీ ప్రవేశం ఉంది అని తెలిపారు. తన జీవితంలో ఎదురైన అనేక అనుభవాలు అవమానాల నేపథ్యంలో నోరూరి తిరిగి మనిషి అయిన మొదట ఆ ఊరిలో విధులన్నిటిని చేపురుతో శుభ్రం చేసేవారు ఆ తర్వాత తన ప్రసంగాల ద్వారా ప్రజల అజ్ఞానాన్ని తొలగించారు దేవుడు పేరుతో జరిగే మూఢనమ్మకాలవల్ల కలిగే నష్టాల గురించి ఆయన ప్రజలకు చెప్పేవారు ఆయన తన ఉపన్యాసాల ద్వారా దొంగిలించవద్దు వడ్డీ వ్యాపారుల నుండి రుణాలు తీసుకోవద్దు మధ్యానికి మాంసానికి బానిసలుగా మారవద్దు దేవుడు పేరుతో జంతువులను చంపొద్దు కులవ్యక్ష పాటించవద్దు దేవుడు రాత్రి విగ్రహంలో లేడు మనలోనే ఉన్నాడని సామాన్యుల మనసులో ముద్రించడానికి ప్రయత్నించారు ఈ సమావేశంలో న్యూ సిటీ అధ్యక్షుడు రాముడు, ఎల్లయ్య, కర్రెన్న, చందు, నెట్టికంటయ్య, శ్రీను,మద్దిలేటి, వీరేష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడితో అహోబిలానికి నరసింహ స్వామి దీక్షాపరులు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 23 (హంస వాయిస్ ): 4 1 రోజులపాటు కఠోర దీక్షను పాటించిన నరసింహా స్వామి దీక్షపరులు ఇరుముడితో ఆదివారము అహోబిలానికి బయలుదేరారు ప్రతి ఏడాది నరసింహ స్వామి దీక్షపరుల సంఖ్య పెరుగుతుంది నరసింహ స్వామి దీక్షను జనవరి 16వ తేదీన స్వీకరించారు వీరి దీక్ష కాలము ఇవ్వడంతో ఇరుముడితో ఎగువ అహోబిలానికి బయలుదేరారు వీరు మాలోల నరసింహ స్వామి సన్నిధిలో సోమవారము దీక్షను విరమింప చేయనున్నారు ఎందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.**



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు

**ఓర్వకల్ ఫిబ్రవరి 23 (హంస వాయిస్ ):**

శ్రీ భ్రమరాంబ బుగ్గ రామేశ్వర మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు,నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను దేవదాయ శాఖ అధికారులకు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని సౌకర్యాలుతో బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకాధికారి మద్దిలేటి, ఫెస్టివల్ కమిటీ సభ్యులు నారాయణ, హుసేనాపురం టిడిపి నాయకులు మధు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ కు ముస్తాబవుతున్న మసీదులు

**త్రాగునీరు,విద్యుత్,పారిశుద్ధ్యం లోపించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి... టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు**

**హోళగుంద, ఫిబ్రవరి 23 (హంస వాయిస్):**

మార్చి నెలలో ప్రారంభమయ్యే రంజాన్ నెల కఠోర ఉపవాస దీక్ష కోసం హోళగుంద మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో అహలె హదీస్ మసీదులు, ఆహలే సున్నతుల్ జమాత్ మసీద్, తబ్లిక్ మసీద్, రాజా నగర్ లోని మసీదులను ఆయా మసీదుల కమిటీ, ముతవల్లీలు అన్ని రంగులతో ముస్తాబు చేస్తున్నారు. రంజాన్ నెలలో ఉపవాస దీక్షలతో పాటు ఐదు పూటల నమాజు రాత్రి వేళలో ప్రత్యేకంగా చేసే తరావీహ్ నమాజు కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయా మసీదుల ముతవల్లిలు కొలిమి వాహిద్, ముల్లావలి, ముల్లా షబ్బీర్, శాలి ఫక్రుద్దీన్, డాక్టర్ ఖాసీం, పింజారు సనావుల్లా, ముల్లా అల్లా బకాష్ ఆదివారం తెలిపారు. ప్రార్థన కోసం వచ్చే ముస్లిం సోదరులు, మహిళలు, బాల బాలికలు, కఠోర ఉపవాస దీక్షల కోసం మసీదులో త్రాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు సదుపాయం కల్పించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. మసీదులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండలంలోని అన్ని మసీదులను రంజాన్ నెల సందర్భంగా మసీద్ ముతవల్లీలు అన్ని హంగులతో ముస్తాబు చేశారు. సంబంధిత అధికారులు రంజాన్ నెలలో ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం లోపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు అబ్దుల్ సుభాన్, డి ఎస్ బాషా, మోయిన్, బడేగర్ అబ్దుల్లా, ముల్లావలి,శాలి అమాన్, సుబాన్,అబ్దుల్ రెహమాన్ తదితరులు కోరారు.







# సంకల్ప స్కీం కింద కుట్టు మిషన్ల పంపిణీ

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకోండి**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**సునిపెంట/నంద్యాల 23 ( హంస వాయిస్ ):**

గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న నేపథ్యంలో వాటన్నింటినీ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆదివారం యూత్ ట్రైనింగ్ సెంటర్ సున్నిపెంటలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, శ్రీశైలం ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ఐటీడీఏ పరిధిలోని మూడు జిల్లాల (ప్రకాశం, నంద్యాల, పల్నాడు) చెంచు గిరిజనులకు సంకల్ప్ స్కీం కింద పంపిణీ చేసే పరికరాల కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, ఐటీడీఏ పీవో శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అభివృద్ధికి దూరంగా ఉన్న గిరిజన తండాలలోని చెంచు గిరిజనులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. గిరిజన మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు సంకల్ప్ స్కీం కింద కుట్టుమిషన్ శిక్షణ పూర్తి అయిన 30 మంది మహిళలకు కుట్టు మిషన్ కిట్లను అందిస్తున్నామన్నారు. అలాగే పౌష్టిక ఆహార లోపం ఉన్న గిరిజనులకు ఫుడ్ బిస్కెట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. మహానంది చెంచుగూడెంలోని 17 మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ వ్యవసాయ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెంచు గిరిజనులు బియ్యం ఇతర ఆహార పదార్థాలు నిల్వ చేసుకునేందుకు డబ్బాలను కూడా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి పథంలో నడిచేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఒక్క చెంచు గిరిజన కుటుంబం వినియోగించుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రతి చెంచుగూడెంలోని విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయకుండా కొనసాగించేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలను చదివిస్తే వృద్ధిలోకి వస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని చెంచు గిరిజనులకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐ.టి.డి.ఓ పిఓను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంత జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ చెంచు గిరిజనులకు కుట్టు మిషన్లు, వ్యవసాయ భూముల పట్టాలు, బియ్యము తదితర పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సురేష్ కుమార్, పీహెచ్ఓ ధనుంజయ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, చెంచు గిరిజన కోఆపరేటివ్ డైరెక్టర్ అంజయ్య, మూడు జిల్లాలచెంచు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**శ్రీశైలం/నంద్యాల 23 ( హంస వాయిస్ )**

; *సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పరిశీలించారు. ఆదివారం శ్రీశైలంలోని హఠకేశ్వరం, కైలాస ద్వారం, కమాండ్ కంట్రోల్ రూమ్, పారిశుద్ధ్యం, 30 పడకల ఆసుపత్రి, మెడికల్ వైద్య శిబిరాలు, తదితర ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హఠకేశ్వరం, కైలాస ద్వారం సమీపాలలో పాదయాత్ర ద్వారా వస్తున్న భక్తులను పరామర్శిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడక దారిలో మెడికల్ క్యాంపులు ఎలా నడుస్తున్నాయి, ఉచితంగా భోజనాలు అందిస్తున్నారా, త్రాగునీటి సదుపాయం ఎలా ఉన్నాయనే విషయాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. నడక దారిలో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొన్నారా, పారిశుద్ధ్యం ఎలా ఉంది, కల్పించిన సౌకర్యాలపై ఆరా తీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీశైల దేవస్థాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలిస్తూ కంట్రోల్ రూమ్ ఎలా పనిచేస్తుంది, ఏదైనా సమస్య ఉత్పన్నమైతే ఎలా కోఆర్డినేట్ చేసుకొని సమస్యను పరిష్కరిస్తున్నారు తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి 30 పడకల ఆసుపత్రిని పరిశీలించి నడుచుకుంటూ వచ్చి హాస్పిటల్లో చేరిన పేషంట్లను పరామర్శిస్తూ ఆరోగ్యం ఎలా ఉందని అడుగుతూ ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. 11 జోన్లుగా విభజించిన శ్రీశైల క్షేత్రం అంతటా పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.









# నల్లమల అడవిలో శ్రీశైలం కాలినడక భక్తులకు ప్రభుత్వం, దాతల సేవలు భేష్

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**కర్నూలు ఫిబ్రవరి 23 ( హంస వాయిస్ ):**

భూకైలాసంగా విరాజిల్లుతూ భక్తుల కోర్కెలు తీరుస్తున్న శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దర్శించుకునేందుకు వందల కిలోమీటర్లు దూరం కాలినడకన నల్లమల అరణ్యం గుండా భక్తులు వస్తున్నారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం నల్లమల అరణ్యంలోని పెచ్చేరువు చెంచుగూడెంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం కాలినడక భక్తులను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కాలినడకన నల్లమల అరణ్యం గుండా శ్రీశైలం పుణ్య క్షేత్రం వచ్చే భక్తులకు ప్రభుత్వం, దాతలు అందిస్తున్న అన్ని సేవలు మెరుగ్గా ఉన్నాయని, అడవిలో భక్తులకు ఎలాంటి లోటు లేకుండా నంద్యాల జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఆహారం, వైద్యం, తాగునీరు, అందుబాటులో అంబులెన్సు సదుపాయం అందిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అన్నిశాఖ అధికారులు సమన్వయం ముందుకు సాగుతున్నారని ఎంపీ శబరి వివరించారు. పెచ్చేరువులో దాతల అన్నదానం కేంద్రాలు, ప్రభుత్వ మెడికల్ క్యాంపులు, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ, శ్రీశైల శివ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సందర్శించి, స్వయాన డాక్టర్ అయినా ఎంపీ శబరి ఉచిత మెడికల్ క్యాంపులో కాలినడకన పెచ్చేరువు చేరుకున్న భక్తులకు వైద్య సేవలు అందించారు. దాతలు ఏర్పాటు చేసిన అన్నదానం కేంద్రంలోనే ఎంపీ శబరి భోజనం చేసి భక్తులు అందుతున్న నాణ్యమైన ఆహారాన్ని పరిశీలించారు.

# రుద్రవరం చేరుకున్న పారువేట ఉత్సవ పల్లకి

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 23 (హంస వాయిస్):**

అహోబిలం లక్ష్మీనరసింహస్వామి పార్వేటి ఉత్సవ పల్లకి అల్లగడ్డ నియోజకవర్గం లోని రుద్రవరం గ్రామానికి ఆదివారం చేరుకుంది ఉత్సవ పల్లకిలోని జ్వాల నరసింహ స్వామి ప్రహ్లాద వరద స్వాములకు వేద పండితులు సంతాన కృష్ణ ప్రత్యేక పూజలను చేశారు కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు రుద్రవరంలో ఉత్సవ పల్లకి ఐదు రోజులపాటు తెలుపుల వద్ద భక్తులచే పూజలు అందుకొని 28వ తేదీ అహోబిలం గ్రామానికి చేరుకోనున్నది

# ఎస్సీ ఉప వర్గీకరణకు వ్యతిరేకంగా బహిరంగ సభ

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 23 (హంస వాయిస్): ప్రభుత్వాలు ఎస్సీ ఉప వర్గీకరణకు ఆమోదం తెలపడంతో ఎందుకు వ్యతిరేకంగా హలో మాల చలో కర్నూల్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మాల మహానాడు నాయకులు యోహాన్ ప్రసాద్ తెలిపారు ఈ మేరకు వారు అల్లగడ్డ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కర్నూల్ లో జరిగే బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు**







# రాష్ట్ర హ్యాండ్ బాల్ లో విజయత కర్నూల్ , విశాఖ జట్లు







**కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 23 (హంస వాయిస్):**

హ్యాండ్ బాల్ కర్నూల్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న పదవ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళలు, జూనియర్ బాలుర హాండ్ బాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. బాలికల విభాగంలో విశాఖపట్నం జిల్లా జట్టు మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానంలో వెస్ట్ గోదావరి జట్టు, మూడో స్థానానికి సంయుక్త విజేతలుగా కృష్ణా జిల్లా జట్టు, ప్రకాశం జిల్లా జట్లు నిలిచాయి. జూనియర్ బాలుర విభాగంలో చాంపియన్ గా కర్నూలు జిల్లా జట్టు నిలువగా, రెండవ స్థానంలో చిత్తూరు జిల్లా జట్టు. మూడవ స్థానంలో శ్రీకాకుళం జిల్లా జట్టు నిలువగా నాలుగవ స్థానంలో ఈస్ట్ గోదావరి జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు,జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్ర రెడ్డి, అంతర్జాతీయ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు సర్వీసెస్ టీమ్ కోచ్ కాసిం సాహెబ్,రాష్ట్ర టెక్నికల్ కమిటీ సభ్యులు నాగేంద్ర, విజయ్ కుమార్, గోపి, ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి సునీల్ కుమార్, జిల్లా యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, షూటింగ్ బాల సంఘం జిల్లా
కార్యదర్శి ఈశ్వర్ నాయుడు , వివిధ జిల్లాల కోచ్ మేనేజర్లు. బెస్ట్ ప్లేయర్ మహిళల విభాగంలో వైజాగ్ చెందిన తులసి, జూనియర్ బాయ్స్ బాలుర విభాగంలో కర్నూల్ కి చెందిన రియాజ్ భాషలు ఎంపికయ్యారు.

## నా నంద్యాల జిల్లా అభివృద్ధి చెందేలా ఆ దేవుళ్ళు

# దీవించాలని కోరుతూ శ్రీశైలం పాదయాత్ర

**- వేలాది మంది అనుచరులతో కాలినడకన శ్రీశైలం బయలుదేరిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**- మూడు గంటల ఆలస్యంగా సాగుతున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాదయాత్ర**

**- రాత్రికి భీమునికొలనులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బస**



**కర్నూలు ఫిబ్రవరి 23 ( హంస వాయిస్ ):**

ఓం నమఃశివాయ, హర హర మహాదేవ శంభో శంకర, మమ్ము చేదుకో మల్లన్న అంటూ నల్లమల అరణ్యంలో ఓంకార నినాదాలతో మారు మ్రోగుతూ వేలాది మంది అనుచరులు, భక్తులు ఆధ్యాత్మిక ఆనందోత్సవాల మధ్య నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బ్రహ్మోత్సవాలలో శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు నల్లమల అభయారణ్యంలో సుమారు 50 కిలోమీటర్ల దూరం కాలినడక పాదయాత్ర చేపట్టారు.

ఆదివారం ఉదయం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ మల్లేశ్వరస్వామీ ఆలయంలో విశేష పూజలు నిర్వహించి పాదయాత్ర మొదలుపెట్టారు. వెంకటాపురం గ్రామ పెద్దలు, శివాలయం అర్చకులు ఎంపీ శబరికి ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం గోసాయికట్ట శ్రీ వీరాంజనేయస్వామికి విశేష పూజలు చేసి, ముర్తుజావలి దర్గాలో దువా సమర్పించి పాదయాత్రగా నాగలూటి చెంచు గూడెం పాఠశాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సందర్శించి సమస్యలు అడిగితెలుసుకున్నారు. అక్కడి నుంచి నాగలూటి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో పూజలు చేసి పెద్ద దేవలాపురం భక్త బృందం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొని రెడ్డి రాజులు నిర్మించిన తాపలు (రాతి మెట్ల మార్గం) ద్వారా శ్రీశైలంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కాలినడకన సాయంత్రం 4 గంటలకు పెచ్చేరువు చెంచు గూడెం కు ఎంపీ శబరి పాదయాత్ర సాగింది. వేలాది మంది భక్తులు, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు, మన తెలుగు భక్తులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో ఫోటోలు, సెల్ఫీలకు అడవిలో పోటీ పడడం, ప్రభుత్వం కాలినడకన శ్రీశైలం వచ్చే భక్తులకు చేసిన ఏర్పాట్లు పరిశీలిస్తూ, చెంచు మహిళలు, గూడెం పెద్దలతో వారి సమస్య లు తెలుసుకుంటూ ఎంపీడాక్టర్ బైరెడ్డి శబరి కాలినడక ప్రయాణం ఆలస్యంగా సాగుతోంది. దీంతో ఆదివారం రాత్రి నల్లమల అరణ్యం భీమునికొలనులోనే ఎంపీ తో పాటు నడచి వచ్చిన వందలాది మంది భక్తులు సేద తీరనున్నారు. సోమవారం ఉదయం శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను ధూళిదర్శనం చేసుకొనున్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

**- శ్రీశైలం నుండి పిజిఆర్ఎస్ లో పాల్గొననున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ఫిబ్రవరి 23 (,హంస వాయిస్):** ఈ నెల 24వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, అలాగే శ్రీశైలంలో రాష్ట్ర గవర్నర్ పర్యటన ఉన్న నేపథ్యంలో శ్రీశైల కార్య స్థానం నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. శివరాత్రి మహోత్సవాల విధుల నిర్వహణ అధికారులు తప్ప మిగిలిన అధికారులు జిల్లా కేంద్రంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఉదయం 930 గంటలకు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జాతీయ అవార్డును అందుకున్న ఏపీ మోడల్ స్కూల్

**మహానంది, ఫిబ్రవరి 23 (హంస వాయిస్):** మహానంది మండల కేంద్రం యం.తిమ్మాపురంలోని ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాల నుండి జాతీయస్థాయిలో ఎంపికైన ప్రాజెక్టుకు గాను విప్రో ఎర్థియన్ అవార్డ్ ను అంతర్జాతీయ కార్పొరేట్ దిగ్గజ సంస్థ అయిన విప్రో లిమిటెడ్ సీఈఓ అనురాగ్ బెహర్ చేతుల మీదుగ అందుకోవడం ఆనందదాయకమని ప్రిన్సిపాల్ కె. లక్ష్మణరావు తెలిపారు. వేల సంఖ్యలో ప్రవేటు విద్య సంస్థలను సైతం వెనక్కు నెట్టి అగ్ర స్థానం లో నిలిచిన తమ పాఠశాల ప్రాజెక్టు ఈ అవార్డు అందుకోవడం తమ పాఠశాలకే కాకుండా అందరికీ గర్వ కారణమన్నారు. ఈ నెల 22 వ తేదిన బెంగుళూరులోని అజీజ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయంలో 14 వ అవార్డ్ ల ప్రధానోత్సవ సభను జాతీయ స్థాయిలో ఘనంగా నిర్వహించారు. జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాలనుండి మొత్తం 23 ప్రాజెక్టులు ఎంపికకాగా అందులో దక్షిణ భారతదేశం నుంచి ఎంపికైన రెండు ప్రాజెక్టులు మన ఆంధ్రప్రదేశ్ కే దక్కటం మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు. పాఠశాల వృక్ష శాస్త్ర అధ్యపకురాలు శైలజ పర్యవేక్షణలో విద్యార్థులు గీతావాణి, సుజాత, అఖిల, ఆకాంక్ష, జయంత్ కుమార్ ల కృషికి గాను వారు అనురాగ్ బెహర్ చేతుల మీదుగా అచీవర్స్ అవార్డ్ తో పాటు 50 వేల నగదు బహుమతిని అందుకున్నారు. ఈ బృందంతో విప్రో సిఈఓ అనురాగ్ బెహర్ జరిపిన చర్చలో మహానంది క్షేత్రంలోని కోనేరులో గల నీటి స్వచ్ఛత గురించి, అలాగే కొన్ని వేల సంవత్సరాల క్రితం నంద్యాల ప్రాంతంలో సముద్రం ఉండేదని అందుకు సంబంధించిన ఆనవాళ్ళకు బేతంచర్లలోని బిల్వస్వర్గం గుహలే ఆధారమని శైలజ పర్యవేక్షణలో తయారుచేసిన ప్రత్యేక డాక్యుమెంటరీ ద్వారా విద్యార్థులు వివరించగా విద్యార్థుల బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి పి.జనార్ధన్ రెడ్డి జాతీయ అవార్డ్ సాధించిన బృందాన్ని ప్రశంసించారు. భవిష్యత్తులో సమాజం మరియు ప్రకృతితో మనిషిని అనుసంధానం చేసి జీవవైవిధ్యాన్ని కాపాడటానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఘన విజయాన్ని సాధించిన పాఠశాల బృందాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అభినందించారు.




# ఒకేరోజు నాలుగు వరుస చోరీలు..

**మహానంది, ఫిబ్రవరి 23 (హంస వాయిస్):** మహానంది మండలంలో శనివారం రాత్రి వేళల్లో వరుస దొంగతనాలు జరిగాయి. మండలంలోని నంది పల్లె గ్రామంలో దర్గాలోకి దుండగులు చొరబడి భక్తులు హుండీలో వేసినటువంటి కానుకల నగదు ఎత్తుకెళ్లారు, ఆర్ఎస్ గాజులపల్లి గ్రామంలోని మూడు కిరాణా దుకాణాలలో చోరీకి పాల్పడ్డారు. కిరణ షాపుల్లోని నగదు, సరుకులను దుండగులు దొంగలించినట్లు కిరాణా షాప్ యాజమానులు తెలిపారు. సమాచారం అందుకున్న మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి విచారణ చేపడుతున్నట్లు, అదేవిధంగా దుకాణా షాపుల యజమానులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నట్లు తెలిపారు.



# ఘనంగా నెరణికి లింగేశ్వర పట్టా దేవర మహోత్సవము

**బీరప్ప డోల్లులతో మారుమోగిన ముద్దటమాగి గ్రామం..**

**హోళగుంద, ఫిబ్రవరి 23 (,హంస వాయిస్):** హోళగుంద మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో నెరణికి లింగేశ్వర స్వామి ద్వితీయ పట్టాభిషేకం దేవర కార్యక్రమం బీరప్ప స్వామి డొళ్ళులతో మారుమోగింది. గ్రామ ప్రజలు సహకారంతో దేవర మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది.దేవర సందర్భంగా 50 సామూహిక వివాహాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 20వేల మంది భక్తులతో ముద్దటమాగి గ్రామం కిటకిటలాడింది.



# కోటప్పకొండపై అగ్నిప్రమాదం.. పోలీసుల అదుపులో అనుమానితుడు

ఏపీలోని పల్నాడు జిల్లా కోటప్పకొండపై అగ్ని ప్రమాదం జరిగింది. కోటప్పకొండ వెనక చెట్లకు కొందరు దుండగులు నిప్ప పెట్టారు. భారీగా మంటలు చెలరేగడంతో చెట్లు దగ్ధమవుతున్నాయి. ఆలయ సిబ్బంది అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలికి చేరుకున్న అధికారులు ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.



# కుంభమేళాకు వెళ్తుండగా బస్సు బోల్తా.. 12 మందికి గాయాలు

కుంభమేళాకు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటన అనందపురం జాతీయ రహదారి వద్ద ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఓ ప్రవేటు ట్రావెల్స్ బస్సు కుంభమేళాకు ప్రయాణికులతో వెళ్తోంది. ఆనందపురం జాతీయ రహదారి వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటలో 12 మందికి గాయాలయ్యాయి. వీరిని వైద్య సేవల నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.



# స్వచ్ఛ సంకల్పం కోసం అందరూ కృషి చేయాలి

ప్రతి పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 50శాతం గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుదలకు వినియోగించాలని జిల్లా పంచాయతీ అధికారి విజయభాస్కర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆదివారం ఉదయం మండల కేంద్రమైన శావల్యాపురంలో హరిత రాయబారులు నివాస గృహాల నుంచి తడి పొడి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. గ్రామస్థులు తమ ఇంటిలోని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంటి వద్దకు వచ్చే హరిత రాయబారుల వృక్షాలు వేసి స్వచ్ఛ సంకల్పం సాధించడానికి తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ తయారవుతున్న వానపాములను ఎరువులు కూడా పరిశీలించారు.